# రసరంజని

సమర్పించే

## హాస్య నాటకం




రచన, దర్శకత్వం

## ఆచార్య మొదలి నాగభూషణ శర్మ

## రవీంద్రభారతి, హైదరాబాద్

నవంబరు 16, 17 & 18 తేదీలలో

2003 సాయంకాలం 6.30 గం॥

# రసరంజని

పదిసంవత్సరాలుగా తెలుగు నాటకరంగం పునరుత్థానానికి అహరహం శ్రమిస్తున్న నాటక సంస్థ రసరంజని.

స్వయంగా అత్యుత్తమ స్థాయిలో నాటకాలను ప్రయోగించడం, ఇతర సమాజాల ఉత్తమ నాటకాలను తన వేదిక మీద ప్రదర్శింపచేయడం, వీలైనంత వరకు ఆ నాటకాలను తన నిత్యనాటక పథకం కార్యక్రమంలో ప్రదర్శింప చేసి నటీనటులకు, సంస్థలకు సహాయ సహకారాలు అందించడం రసరంజని ప్రధాన లక్ష్యం. నటీనటులను తీర్చిదిద్దడానికి నాటక శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం, నాటక రచనలో పోటీలు నిర్వహించడం, నాటకకర్తలను ప్రోత్సహించి వారి నాటకాలను రంగస్థలానికి అనువుగా మలచడానికి సహాయపడి ఆ నాటకాలను ప్రదర్శించడం గత పది సంవత్సరాలుగా రసరంజని కొనసాగిస్తున్న ప్రణాళిక. సహృదయం ఔత్సాహిక సామాజికులను పెంపొందించుకోవడం కోసం కేవలం పదిరూపాయల ప్రవేశ రుసుమును మాత్రమే వసూలు చేస్తూ అంతకు పదింతలు నాటక ప్రయోగ ప్రదర్శనలకు వెచ్చిస్తూ తెలుగునాట నాటకోద్యమ స్ఫూర్తికి మార్గదర్శకం అవుతున్న సంస్థ రసరంజని.

తెలుగు నాటక పురోభివృద్ధిని నిరంతరం అభిలషించి తమ సహాయ సహకారాలు అందించే పెద్దల ఆశీస్సులతో, నాటకం తమ ఊపిరిగా భావించే యువ నటీనటుల ఉద్వేగ భరిత సహకారంతో సాగుతున్న రసరంజని రథసారథులు వీరే:

| | | |
|---|---|---|
| వ్యవస్థాపక అధ్యక్షులు | : | శ్రీ హెచ్.జె. దొర ఐ.పి.యస్. |
| కార్యనిర్వాహక అధ్యక్షులు | : | శ్రీ కె.వి. రమణ ఐ.ఎ.యస్. |
| ఉపాధ్యక్షులు | : | శ్రీ బిహెచ్. వి. సుబ్బారావు<br>శ్రీ చాట్ల శ్రీరాములు |
| కార్యదర్శి | : | శ్రీ జె.వి. సోమయాజులు |
| సహకార్యదర్శి | : | శ్రీ గరిమెళ్ళ రామమూర్తి |
| కోశాధికారి | : | శ్రీ దుగ్గిరాల సోమేశ్వరరావు |
| కార్యవర్గ సభ్యులు | : | శ్రీ ఎం. ఫ్రాన్సిస్,<br>శ్రీ యస్.మోహన్<br>శ్రీ ముట్నూరి కామేశ్వరరావు<br>శ్రీ తల్లావఝుల సుందరం |

## ప్రదర్శక బృందం

### రచన : మొదలి నాగభూషణ శర్మ

| | | |
|---|---|---|
| కేశవ చంద్ర కామరాజదేవ్ | : | యం. ఫ్రాన్సిస్ |
| వత్సల | : | శ్రీమతి యం. జయశ్రీ |
| గోపాలం | : | కె. నటరాజ్ |
| మదన | : | శ్రీమతి జయశ్రీ |
| కిశోర్ | : | వెంకన్నబాబు |
| రామనాథం | : | వై. మల్లికార్జున్ |
| ముత్యాలు | : | యస్. మోహన్ |
| పాప | : | స్వర్ణగౌరి |
| జయప్ప భాగవతార్ | : | యన్. కామేశ్వరశర్మ |
| మునసబు | : | ఎం. భజరప్ప |
| ఇన్‌స్పెక్టరు పోతునాయుడు | : | బి. నారాయణ |
| వెంకటి | : | వెంపటి రాధాకృష్ణ |
| బుద్ధుడు | : | పుండరీకాక్షశర్మ |
| సింహాద్రి | : | వై. శ్రీనివాస్ |

## సాంకేతిక బృందం

| | | |
|---|---|---|
| స్టేజ్ ఇన్‌ఛార్జ్ | : | సురభి నాగేంద్రప్రసాద్ మల్లికార్జున్, |
| రంగస్థల నిర్వహణ | : | వెంపటి రాధాకృష్ణ, స్వర్ణగౌరి వేణుగోపాల్ |
| సంగీతం | : | మధుసూదనాచారి |
| మేకప్ | : | గోపాలస్వామి |

సాంకేతిక నిర్వహణ, ప్రయోగ సహకారం

### గరిమెళ్ల రామమూర్తి

దర్శకత్వం

### మొదలి నాగభూషణ శర్మ

**అశ్రుతర్పణం**

మా సహచరుడు, గొప్పనటుడు, సహృదయ మనీషి 'మదన కామరాజు కథ'లో చక్కని పాత్రకు జీవం పోస్తూ మధ్యలోనే తన జీవితానికి, మాకు, తెలుగు నాటకరంగానికి వీడ్కోలు చెప్పి వెళ్ళిపోయిన మాన్య మిత్రుడు శ్రీ కె.వి.శాస్త్రికి రసరంజని సజల నయనాలతో తన నివాళిని అర్పిస్తున్నది.

# మదన కామరాజు కథ

**ఏమండోయ్! మిమ్మల్నే!!**

పెళ్ళయిన తొలిరోజుల్లో మమేకంగా ఉండే మగాడు కాలంగడిచిన కొద్దీ చిరుతిళ్ళకు పాకులాడు తాడెందుకండీ? ఆడది అనహాయం కనకనా? పోనీలే, ఈ సారికయినా బాగుపడడా – అనే భార్యల ఓర్పా?...ఏమిటి దీనికి కారణం?

పక్క చూపులు, తొంగిచూడడాలు, ప్రేమ కలాపాలు సాగించడం, రెండర్థాల మాటలు, ప్రమాదం ముంచుకువస్తే ఏమంచం కిందనో దాక్కోవడం, ఇవేవీ కుదరకపోతే బుకాయించడం – ఇవన్నీ ఇటువంటి మగధీరుల శృంగార జీవితాల్లో కనిపించే ఆటుపోట్లు.

వీటికి సుతారంగా అద్దం పడుతూ, సునిశితంగా మందలిస్తూ ఆసాంతమూ హాస్యభరితంగా సాగే నాటకం **మదనకామరాజు కథ.**

ఏ అమ్మాయి కనిపించినా అంచెలంచెలుగా ప్రేమించి పారేసే కామరాజులు, మొగుడి చిరుతిళ్ళ వ్యవహారం తెలిసినా అదను కోసం కాచుక్కూర్చునే వత్సలాదేవులు, అవసరం కొద్దీ తప్పించుకు తిరిగే మదనలు, అటూయిటూ కూడా చూస్తూ సంగతులు తెలుసుకున్నా నోరు తెరుచుకు చూడడం తప్ప ఏమీ చెయ్యలేని గోపాలాలు, ఏ స్త్రీనైనా కళ్ళార్పకుండా చూసే చిన్నతనం వదలని కిశోర్‌లు – వీళ్ళంతా ఈ సాంసారికేతర ప్రేమవ్యవహారంలో భాగస్వాములు. పరిస్థితుల్ని తమకు అనువుగా మార్చుకుని మనుషుల్ని ఎగదోసే జయప్పలు, ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడే మునసబులు, జరుగుతున్న విషయాల్ని నిక్కచ్చిగా చెప్పే ముత్యాలు – ఇందులో తటస్థపడే నిజజీవిత పాత్రలు. ప్రేమకథని నాటకీయం చెయ్యడానికి ఉపయోగపడే వేషధారులూ ఉన్నారు ఈ నాటకంలో! మగవాళ్ళు ఆడవేషాలు వేయడం, నటులు నిజజీవితంలోనే వేషధారణ చేసుకురావడం – ఈ హాస్యనాటకానికి ఆలంబనలు.

ప్రతిక్షణం కడుపుబ్బ నవ్వించే సన్నివేశాలతో ఆసాంతం మిమ్మల్ని అలరించే అసలు సిసలైన సంపూర్ణ హాస్యనాటకం **మదన కామరాజు కథ!**

దీనిని రాసింది – **మొదలి నాగభూషణ శర్మ**

ప్రాచీన, అర్వాచీన నాటక రచనా, ప్రయోగాలను అధ్యయనం చేసిన పరిశోధకులు. రంగస్థలం మీద ప్రయోగించిన దర్శకులు. కొన్ని తరాల విద్యార్థులకు పాఠం చెప్పిన ఆచార్యులు. భారతీయ, పాశ్చాత్య నాటక చరిత్రలలోని అత్యుత్తమ నాటకాలను అనువదించి, ఆ నాటకాలకు సాధికారికమైన ప్రయోగాలను రూపొందించారు. 20 అనువాదాలను మరో 20 స్వతంత్ర నాటకాలను రచించారు. ఆంగ్లంలోను, తెలుగులోను 60 నాటకాలకు దర్శకత్వం వహించారు. ఇటీవలి 'ప్రజా నాయకుడు ప్రకాశం' అశేష ప్రజాదరణ పొంది, రాష్ట్రంలోని ముఖ్య పట్టణాలలోనే కాక, ఢిల్లీ, ముంబాయి వంటి ప్రాంతాలలో కూడా ప్రదర్శింపబడి **సాహితీవేత్తల**, నాటక ప్రియుల మన్ననలు పొందింది.